తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 350 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం మార్చి 29, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur









# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

- థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం

**బ్యాంకాక్,మార్చి28(తెలుగు-వెలుగు):** మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు- ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ వివరాలు 2లో

## అర్హు లందరికీ కార్డులు..

# సన్నబియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి





**నల్లగొండ,మార్చి28(తెలుగు-వెలుగు):** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నా మని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతు న్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

---

## సెంట్రల్ వర్సిటీ భూముల

# అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే...
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,28(తెలుగు-వెలుగు):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచే-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా వివరాలు 2లో



# భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

**న్యూఢిల్లీ, మార్చి28(తెలుగు-వెలుగు):** భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని వివరాలు 2లో

# సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

- అనుమానాస్పద స్థితిలో ముగ్గురు చిన్నారుల మృతి
- మరో ఘటనలో బావిలో పడి ఇద్దరు కార్మికుల దుర్మరణం



**సంగారెడ్డి, మార్చి28(తెలుగు-వెలుగు):** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. అలాగే ఇద్దరు వలసకార్మికులు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి చనిపోయారు. ఈ సంఘటన కోహీర్ మండలం పైడిగుమ్మల్‌లో విషాదం వివరాలు 2లో

---



# భావ స్వేఛ్ఛను గౌరవించాలి

- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చి28(తెలుగు-వెలుగు):** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేఛ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వివరాలు 2లో

# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

- తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం



2లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు



**నాగర్ కర్నూల్, మార్చి28(తెలుగు-వెలుగు):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు వివరాలు 2లో



2లో

# ఆకాశాన్ని తాకేలా ఎగిసిపడిన నీరు

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు



**హైదరాబాద్, మార్చి28(తెలుగు-వెలుగు):** బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కొందరు సెలబ్రిటీలను పోలీసులు విచారించారు. అయితే ఇలా చేయడం ద్వారా బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిర్మూలించ లేమని సిఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం(సిట్)ను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఈ క్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే టాక్ వినిపిస్తోంది. సిట్ గురించి అసెంబ్లీలో ప్రకటన చేసే ముందు సిఎం ఓ సమావేశం నిర్వహించారు. వివరాలు 2లో

## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

(మొదటి పేజీ తరువాయి)

జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు- తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు.

## భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్ లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకు న్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రక ంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాప కులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు.సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

(మొదటి పేజీ తరువాయి)

పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ స.రాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బెట్టింగ్ యాప్స్‌కు నిర్మూలనకు.. సజ్జనార్‌కు కీలక బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభలోని ఆయన కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిజిపి జితేందర్, డిజి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కమీషనర్ సివి ఆనంద్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్‌తో పాటు సజ్జనార్ కూడా పాల్గొన్నారు. దీంతో ఈ సిట్ ఏర్పాటులో సజ్జనార్‌కి కూడా కీలక బాధ్యతలు అప్పగిస్తారనే వార్తలు చెక్కర్లు కొడుతున్నాయి.

## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, మార్చి28(తెలుగు-వెలుగు):** బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## ఆకాశాన్ని తాకేలా ఎగిసినపడిన నీరు

### - దేవాదుల పైపులైన్ లీకేజీ

**హైదరాబాద్, మార్చి28(తెలుగు-వెలుగు):** జిల్లా ధర్మసాగరం మండలం సాయిపేటలో దేవాదుల పైప్‌లైన్ లీకైంది. దీంతో ఆకాశాన్ని తాకేలా నీరు పైకి ఎగసిపడ్డాయి. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా పోతున్నది. ధర్మసాగర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు పైప్‌లైన్ గుండా వెళ్తున్నాయి. అయితే విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ ఫెయిల్యూర్ కారణంగా మోటార్ ట్రిప్ అయింది. దీంతో పైప్‌లైన్ పగలిపోవడంతో ఫౌంటేన్‌ను తలపించేలా భారీగా నీరు పైకి ఎగసింది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృధాగా పోతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

(మొదటి పేజీ తరువాయి)

చోటు చేసుకుంది. ఇకపోతే పిల్లల మృతి ఘటనలో వారి తల్లి రజిత తీవ్రమైన కడుపునొప్పితో స్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పదంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు కంటతడిపెట్టారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఇద్దరు వలస కార్మికులు బావిలో పడిపోయి చనిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతి చెందిన ఇద్దరు యూపీ, ఒడిశాకు చెందిన బైద్యనాథ్ భట్ (25), హరిసింగ్ మజ్ హీ(30)గా గుర్తించారు. పైడిగుమ్మల్ లో వెంచర్ పనులకు వచ్చి ఇద్దరు కార్మికులు మార్చి 10న అదృశ్యమైనట్లు చెప్పారు. మార్చి 13న కోహీర్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు వచ్చినట్టు చెప్పారు. పైడిగుమ్మల్ గ్రామానికి వచ్చి తిరిగి పని ప్రదేశానికి వెళ్తూ దారితప్పి బావిలో పడిపోయినట్లు పోలీసుల అనుమానిస్తున్నారు. మార్చి 27న రాత్రి వ్యవసాయ బావిలో మృతదేహాలను గుర్తించారు పోలీసులు. మృతదేహాలను బావిలో నుంచి వెలికితీసి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోహీర్ పోలీసులు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరో మారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందా లు మధ్యాహ్నాం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## ఎసిబికి చిక్కిన ఆదిలాబాద్ మెడికల్ ఆఫీసర్

**ఆదిలాబాద్, మార్చి28(తెలుగు-వెలుగు):** ఓ మెడికల్ షాపు నిర్వాహకుడి నుంచి రూ.30వేలు లంచం తీసుకుంటూ ఆదిలాబాద్ జిల్లా ఎక్స్టె-న్షన్ మెడికల్ అధికారి రవిశంకర్ ఏసీబీకి పట్టు-బడ్డారు. మాస్ మీడియా అధికారిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ఆయన గుడిహత్నూరు మండలం మన్నూరు గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ మైనర్ బాలిక అబార్షన్ విషయంలో తన మెడికల్ షాపు నుంచే మందులు సరఫరా అయ్యాయని అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానికంగా ఉన్న ఓ మెడికల్ షాపును తనిఖీ చేశారు. ఈ కేసులో తన పేరు లేకుండా ఉండాలంటే రూ. 30 వేలు ఇవ్వాలని షాపు నిర్వాహకుడిని డిమాండ్ చేశాడు. అధికారి అడిగిన ప్రకారం లంచం ఇచ్చేందుకు ఒప్పుకున్న షాపు నిర్వాహకుడు శుక్రవారం డీఎంహెచ్ కార్యాలయంలో ఆ మొత్తం ఇచ్చేందుకు వెళ్లాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా రవిశంకర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని మాస్ మీడియా అధికారి చాంబర్లో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.

## చరిత్రలో నిలిచిపోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### ● బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి

**హన్మకొండ,మార్చి28(తెలుగు-వెలుగు):** హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు-చేసుకుంటాయని

## భావస్వేచ్ఛను గౌరవించాలి

(మొదటి పేజీ తరువాయి)

వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

## పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

### ● తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి28(తెలుగు-వెలుగు):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

### ● పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,మార్చి28(తెలుగు-వెలుగు):** స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.



బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే గారు సందీప్ రెడ్డి గారు మాజీ జెడ్పీ చైర్మన్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు BRS రాష్ట్ర నాయకులు మరియు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా గొట్టిముక్కుల జస్వంత్ రావు దేశాల్ పుట్టినరోజు వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు గొట్టిముక్కుల జస్వంత్ రావు (దేశాల్) పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేపీహెచ్బీ లోని యోగ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు పాల్గొని దేశాల్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న కోదండరామయ్య...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ వద్ద గల మజీద్ వద్ద షేక్ రజాక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోదండ రామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆజీజ్ బాయ్, మస్తాన్, కబుల, కేరుబ్, ముక్రమ్, ఈమాద్, పండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణీత్ గ్రూప్ ఎండి నరేంద్రకు మాతృవియోగం...

### - పరామర్శించిన మాజీ మంత్రులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యే...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రణీత్ గ్రూప్ ఎండి నరేంద్ర మాతృమూర్తి శుక్రవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజులు నరేంద్ర నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# నైట్ బీట్స్, పెట్రోలింగ్ సర్ప్రైజ్ చెక్..

- జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పికెట్స్ ఏర్పాటు..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం మధ్య రాత్రి సంగారెడ్డి పట్టణంలో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజలతో మాట్లాడిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసిన పికెట్స్, బీట్ లను జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్. గురువారం మధ్య రాత్రి సర్ప్రైజ్ చెక్ చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పీ ముస్లిం సోదారులతో మాట్లాడి, వారి ఆచార్య సాంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. అన్ని మతాలకు చెందిన పండగలను కలిసి జరుపుకోవాలని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించి, మత సామరస్యాన్ని చాటాలని ఎస్పీ గారు సూచించారు. అనంతరం బీట్స్ పికెట్స్ ను చెక్ చేస్తూ.. విధి నిర్వాహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యల తలెత్తడానికి అవకాశం ఉన్న వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తూ.., త్వరగా స్పందించడం ద్వారా సమస్యను జటిలంకాకుండా నివారించవచ్చు అన్నారు. సంఘవిద్రోహ శక్తులు ఎవరైన జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదిలేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

- షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”
- షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం
- వేసవిలో మంచినీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- పారిశుద్ధ్యం, వీధిదీపాల అమలుపై జాప్యం చేయొద్దు






**షాద్‌నగర్:** పట్టణంలో రాబోయే వేసవిని పురస్కరించుకొని ప్రజలకు తాగునీటి వసతికి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో కార్యాలయం సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు తాగునీటి అవసరాల కోసం ఇబ్బందులు పడకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి వసతికి సంబంధించిన వనరులను పటిష్ట పరచుకోవాలని కమిషనర్ కు సూచించారు. అదేవిధంగా బోర్లు ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే వాటిని మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని కాలనీలో డ్రైనేజీ సమస్యపై ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. దోమల బెడద లేకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. ముఖ్యంగా వీధి దీపాల రూపకల్పనలో నిర్లక్ష్యం చేయకూడదని ప్రజల అవసరాలకు అనుగుణంగా వీధిదీపాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. టియుఎఫ్ఐడిసి నిధులు మరో 10 రోజుల్లో వచ్చే అవకాశం ఉందని వీటితో అన్ని పనులు పూర్తి చేసుకోవచ్చని సూచించారు. మున్సిపల్ సిబ్బంది కొరత అంశాన్ని ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు. మున్సిపాలిటీకి వివిధ పనులపై వచ్చే ప్రజలకు సిబ్బంది తగు సమాధానం చెప్పాలని ముఖ్యంగా ఎల్ఆర్ఎస్ కు సంబంధించి ఎవరైనా అనుమానాలతో వస్తే వారికి నివృత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో సిబ్బంది ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపాలిటీలో సిబ్బంది అన్ని విధాల పనులు నిర్వహిస్తారని ఎక్కడ అలసత్వం జరగదని వివరించారు.

## సమర్థవంతమైన నాయకత్వం కలిగిన నల్లమిల్లి: జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజకీయ తీరు,సమర్థవంతమైన నాయకత్వం పట్ల తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ప్రశంసలు కురిపించారు.గురువారం రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ(బిక్కవోలు) ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా పిక్కి నాగేంద్ర విలేకరులతో మాట్లాడుతూ ఆలోచన శక్తి ఉన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అని ఇటువంటి నాయకుల ఆలోచన ప్రజలకు, నియోజకవర్గ అభివృద్ధికి మేలు చేకూరే విధంగా ఉంటుందని అన్నారు. వైసిపి ఎంపీటీసీలు బిజెపిలో చేరి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడుగుజాడల్లో నడిచి మండల అభివృద్ధికి దోహదపడాలనే ఆలోచన చేయడం శుభ పరిణామం, అభినందనీయమని అన్నారు.ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎంపికైన తేతలి సుమకు నాగేంద్ర శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా రానున్న రోజుల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీపీ సుమ నాయకత్వంలో బిక్కవోలు మండలం అభివృద్ధి చెందడం ఖాయమని నాగేంద్ర చెప్పారు.

# పచ్చటి అడవిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణం

- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- మండల వ్యాప్తంగా 52వ రోజు కొనసాగుతున్న నిరసనలు



**గుమ్మడిదల:** పచ్చటి పొలాల వాతావరణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారా నగర్ వద్ద డంపింగ్ యార్డ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా రైతులు, మండల ప్రజల నిరసనలు శుక్రవారానికి 52వ రోజుకు చేరుకున్నాయి. పచ్చని అడవిలో చెత్త వేస్తే పంటలు దెబ్బతిని, భూగర్భజలాలు కలుషితం అవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, “డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ హాని జరుగుతుంది అన్నారు. పచ్చటి పొలాల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,సురభి నాగేందర్ గౌడ్, దోమడుగు బాల్ రెడ్డి, జగ్గారెడ్డి బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ, గోపాల్, రమేష్, శంకర్ యాదవ్, బిక్షపతి రెడ్డి, అయుబ్, శ్రీనివాస్ రెడ్డి,దీక్షలో పాఠక్ లక్ష్మారెడ్డి, ఆర్.రమణారెడ్డి ఆర్.రామ్ రెడ్డి, ఆర్.బాల్రెడ్డి,మద్దుల బలరాం రెడ్డి, కావలి అశోక్, కే.రాజిరెడ్డి, కావలి రమేష్, రాజశేఖర్ రెడ్డి, పుట్ట ఎల్లయ్య జేఏసీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో ప్రపంచ జల దినోత్సవం నీటి పొదుపు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్







**గచ్చిబౌలి:** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో వరల్డ్ వాటర్ డే నీటిని వృధా చేయకూడదు అని అవగాహన కలిగించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జలమండలి ఆఫీస్ పెట్ డివిజన్ 15 ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల పునరుద్ధరణ ఇంకుడు గుంతల పై అవగాహన కార్యక్రమాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డ్ జలమండలి ఆధ్వర్యంలో పది రోజులపాటు అవగాహన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు నేతాజీ నగర్ కాలనీ యందు అవగాహన ర్యాలీ మరియు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కాలనీ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు వారు పాల్గొని జల సంరక్షణే మన సంరక్షణ ఉపరితల , భూగర్భ జలాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉంది ప్రతి ఒక్కరు కూడా నీటి సంరక్షణ భాగస్వాములు కావాలి నీటి సంరక్షణ అనేది మానవజాతి మనుగడ కోసం వాటర్ బోర్డు దాదాపు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు చేసి గోదావరి కృష్ణ సింగూరు నుండి నగరానికి నీరు సరఫరా చేస్తున్నారు ఎంతో ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని జల మండలి నిర్వహిస్తుంది కాబట్టి ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉంటూ నీటి వృధా చేయకుండా నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే నరసింహ యాదవ్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ రాయుడు, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, మణికంఠ, నరేష్ నాయక్, శంకర్ మార్వాడి, లక్ష్మణ్ నాయక్, వేణు మాధవ్, మహిళా సోదరీమణులు లక్ష్మమ్మ, జయమ్మ, కృష్ణవేణి, ఇందిరా బాయ్, కాలనీ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరులు మరియు కాలనీలోని ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రజాహిత ఎన్జీవో హెడ్ కొండపల్లి జయశంకర్ మాట్లాడుతూ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఐక్యరాజ్యసమితి వారు హిమనీ నదాలు కాపాడండి అనే థీమ్ ని తెలియజేస్తున్నారు పర్యావరణాన్ని కాపాడినప్పుడే మంచు దిబ్బలు కాపాడబడతాయి హీమనీ నదాలు కరిగిపోయాయి అంటే భూమిపైన నీటి సాంద్రత నీటి యొక్క లభ్యత తక్కువవుతుంది తద్వారా నీటి కరువు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి వాటర్ బోర్డ్ సిబ్బంది మరియు ప్రజాహిత సభ్యులు పవన్ కుమార్, ఆదర్శ్ , క్రాంతి ఎన్జీవో జయశంకర్ పాల్గొన్నారు

## మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి



**తెలుగు-వెలుగు చేర్యాల ప్రతినిధి:** భద్రాచలంలో ఇటీవల బిల్డింగ్ కూలి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం చేర్యాల మండల అధ్యక్షుడు కుర్రారం బాల నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుర్రారం బాల్ నరసయ్య మాట్లాడుతూ బిల్డింగ్ కూలిపోవడంతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 20 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియో అందజేయాలన్నారు. గాయపడిన వారికి రూ. ఐదు లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికుల కు జీవితాంతం పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు.



# క్రీడలను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్

**● ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తోనే క్రీడలకు ప్రోత్సాహం.. పొన్నం ● హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తాం.. ● విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఏకైక లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేస్తుంది..**








**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ శాసనసభసభాపతి గడ్డం ప్రసాద్ , టి ఎస్ కే డి ఎ అధ్యక్షులు,పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథోరిటీ చైర్మన్ శివసేన రెడ్డి ,కియో అధ్యక్షులు భరత్ శర్మ,వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ ,ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ,లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ .రాగం నాగేందర్ యాదవ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు.వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పోర్ట్స్ ను ప్రోత్సహించే విధంగా మండల స్థాయి,జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని శాసనస సభాపతి .గడ్డం ప్రసాద్ తెలిపారు.క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలు అందిస్తుందని,గడిచిన 10సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతటి గొప్ప పోటీలు నిర్వహించుకోకపోవడం చాలా శోచనీయమన్నారు,దేశవ్యాప్తంగానే క్రీడలన్నింటికీ తెలంగాణ రాష్ట్రం సెంటర్ పాయింట్‌గా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ వేదికగా 2027లో జరిగే ఆసియా కరాటే పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని అందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఉదయం తెలిపారని తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారుగచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు 29 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు నుండి 1500 మంది క్రీడాకారులతో ఘనంగా ఈ కరాటే పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి ఈ పోటీల ద్వారా మన అథ్లెట్ల అంకితభావం మరియు నైపుణ్యాన్ని భారత్ దేశం అంతటా కరాటే సమాజాన్ని బలోపేతం చేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి క్రీడాకారులకు చాలా ప్రోత్సాహం అందిస్తున్నారని,కరాటే పోటీలను ఇంత గొప్పగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ శ్రీ.రఘునందన్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు ఆహార పదార్థాలు పంపిణీ







**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి రైజింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సహస్ర మొదటి జన్మ దినోత్సవం సందర్భంగా దివ్యాంగ పిల్లలకు పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.శుక్రవారం చిన్నం వీర రామారెడ్డి సత్యవేణి దంపతుల కుమార్తె సహస్ర మొదటి జన్మ దినోత్సవం సందర్భంగా అనపర్తి భవిత సెంటర్లో ఉన్న దివ్యాంగ పిల్లలకు ప్రోటీన్ పౌడర్, పాలు,పెరుగు ప్యాకెట్లు, గ్లూకోజ్, సబ్బులు, పలకలు ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.అనంతరం స్థానికంగా నివాసం ఉంటున్న మట్టి బొమ్మలు అమ్ముకునే నిరుపేద కుటుంబానికి 20 కేజీల గోధుమపిండి,ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లమిల్లి ఆదిరెడ్డి, నల్లమిల్లి ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు షేర్లింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్గూడా ,పటాన్చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 25 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 15, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 2 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 4 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. కమిష నర్ జోనల్ కమిష నర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావా ణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకో వాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రసా ్ధయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. ఆయా జోనల్ విభాగాల అధికారులు కూడ ప్రజావాణిలో పాల్గొనారు.




# వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రజాస్వామ్యంపై దాడి!

**● షాద్‌నగర్‌లో ముస్లింల నిరసన**

**● పట్టణంలోని ఆయా మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు**










**షాద్‌నగర్:** కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడిగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పేర్కొంటుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు హాఫీజ్ అన్వర్, అలీమ్ షాకిబ్, హాజీ, ఫయాజ్ భాయ్, నయీం, ఇర్ఫాన్, యూసుఫ్, ఆసిఫ్ గోరి, పర్వేజ్, ఆసిఫ్, షాకీర్, షకీల్ తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు శుక్రవారం నమాజ్ ప్రార్థనల అనంతరం ఆయా మసీదుల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ.. శతాబ్దాల కాలం నుంచి బలంగా ఉన్న మన దేశ బహుళ మత సమాజ సామరస్యాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ నిరంతరంగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొచ్చారని ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేయడం, దురభిప్రాయాలను సృష్టించడం ద్వారా మైనారిటీ వర్గాలను బూచిగా చూపేందుకు బీజేపీ యత్నిస్తోందని విమర్శించారు. వక్ఫ్ బిల్లు పూర్తిగా లోపభూయిష్టమని పేర్కొన్నారు. వక్ఫ్‌లను నిర్వహించేందుకు గత చట్టాల ద్వారా ఏర్పాటు చేసిన సంస్థల స్థాయి, అధికారాన్ని తగ్గించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ ప్రయోజనాల కోసం భూమిని ఎవరు దానం చేయవచ్చో నిర్ణయించడంపై ఉద్దేశపూర్వకంగా అస్పష్టత ఇచ్చారని, వక్ఫ్ నిర్వచనాన్నే మార్చారని వారు ఆరోపించారు. వక్ఫ్ పాలనను బలహీనం చేసేందుకు ప్రస్తుతం ఉన్నచట్టంలోని నిబంధనలు తొలగించారని, వక్ఫ్ భూములను అక్రమించిన వారికి రక్షణ కల్పించేలా మార్పులు చేశారని ఆరోపించారు.

**బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన**

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్టు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రకటించిందనీ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శన విజయవంతం కావడంతో జాతీయస్థాయి ఆందోళన జరపాలని కార్యాచరణ రూపొందించినట్టు తెలిపింది. ఇందుకోసం 31 మందితో యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. మొదట దశలో భాగంగా ఈ నెల 26న పట్నాలోని అసెంబ్లీ ఎదుట, 29న విజయవాడ (అమరావతి)లోని అసెంబ్లీ ఎదుట ధర్నాలు చేయనున్నట్టు తెలిపింది. 'వక్ఫ్ బిల్లుకు మద్దతు ఉపసంహరించండి...లేకుంటే మా మద్దతును కోల్పోతారు' అన్న సందేశాన్ని బీజేపీ మిత్ర పక్షాలకు పంపించడమే ఈ ధర్నాల ఉద్దేశమని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ప్రదర్శనలను జరుపుతామని ఇందులో పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, ముంబయి. కోల్‌కతా, బెంగళూరు, మలేర్‌కోట్లా (పంజాబ్), రాంచీల్లో భారీ ఊరేగింపులు ఉంటాయని వివరించారు

# ఉగాది కవి సమ్మేళనము






**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయిగారు జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ శ్రీ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి శ్రీ కటకం వెంకటరామశర్మ, ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారులు హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ " ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింపజేస్తుంటాడు" అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్కిటిక్ యెండూరి సురేష్ బాబుగారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్ధన్, జిల్ మల్లేష్, నందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, జీవి రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లిని దర్శించిన మనోజ్ రెడ్డి దంపతులు



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కోరిన కోర్కెలు తీర్చే, చంటిపిల్లల్ని చల్లగా చూసే తల్లిగా ప్రసిద్ధిగాంచిన అనపర్తి మండలం కొప్పవరం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులు దర్శించుకున్నారు.శుక్రవారం అమ్మ వారి జాతర, తీర్థ మహోత్సవం సందర్భంగా మనోజ్ దంపతులు ముత్యాలమ్మ తల్లిని దర్శించారు.మనోజ్ దంపతులతో పాటు కర్రి వెంకటరామారెడ్డి, ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ముత్యాలమ్మ తల్లిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం కొప్పవరం గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 135 వ జాతర,తీర్థ మహోత్సవం సందర్భంగా అనపర్తి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ తాడి సూరా రెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీర్రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి కర్రి సర్రెడ్డి, అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి,సత్తి ప్రదీప్ రెడ్డి, మల్లిడి సత్తిరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులను చితకబాధితున్న పీఈటీని సస్పెండ్ చేయాలి

### - డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్

**హైదరాబాద్, మార్చి 28:** అకారణంగా చిన్నపిల్లలను చితకబాదుతున్న కూత్బులాపూర్ లోని తెలంగాణ మైనారటి రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ పీఈటీ నవీన్ ను సస్పెండ్ చేయాలని దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(డీబీఎస్ఎఫ్) రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం 9వ తరగతి స్టూడెంట్స్ చెవుల మీద కొడితే రక్తం కూడా వచ్చిందన్నారు. గతంలో కొట్టినట్టే మళ్ళీ విద్యార్థుల మీద రౌడీ ఇజం చూపిస్తున్నాడని ఇతని మీద స్టూడెంట్స్ పేరెంట్స్ మండి పడుతున్నారు. స్కూల్లో పిల్లలను ఇష్టం వచ్చినట్టు కొడుతున్నాడని 2013లో కే.పీ.హెచ్.బీ ఇతని మీద కేసు కూడా పెట్టారన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్

**కోరుట్ల మార్చి28:** జాతీయ బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణ య్య సూచనల మేరకు రాష్ట్ర అ ధ్యక్షు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండ పల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపే ట గ్రామానికి చెందిన పోలోజు శ్రీ నివాస్ ను నియమిస్తూ రాష్ట్ర కా ర్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు అందజేశా రు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గా నికి చెందిన పోలోజు శ్రీనివాస్ వి విధ సామాజిక కార్యక్రమాలలో భా గస్వాములైనందున బీసీలను చై తన్య పరుస్తు వివిధ బీసీ ఉద్య మాల్లో పాల్గొన్నందుకుగాను పోలో జు శ్రీనివాస్ ను ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ము సి పట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నా రు.ఈ సందర్భంగా పోలోజు శ్రీని వాస్ మాట్లాడుతూ తనపై నమ్మ కం ఉంచి నా నియమకానికి సహక రించిన ముసిపట్ల లక్ష్మీనారాయణ కు కృతజ్ఞతలు తెలిపుతూ కొండప ల్లి మండలంలో ని అన్ని బీసీ కులా లను కలుపుకొని సామాజిక వర్గా న్ని చైతన్యవంతులను తెలియట కు తన వంతు కృషి చేస్తానని తెలి పారు.



## తాటికుంట గ్రామంలో ప్రతిభ కనబరిచిన ఆణిముత్యాలు

- ఒకే కుటుంబంలో ఇద్దరు ఉద్యోగాలు సంపాదించారు
- ఇండియన్ ఆర్మీ,సోల్జర్ ఉద్యోగాలు



**గద్వాల/మల్దకల్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ దుబ్బోని బాయి బుడ్డన్న కుమారుడు డి.బి.సందీప్ కుమార్ బోయ దుబ్బోని బాయి ఆంజనేయులు కుమారుడు డి.బి కుమార్ నాయుడు ఇద్దరు కూడా ఇండియన్ ఆర్మీ సోల్జర్ గా ఎంపిక తండ్రి వ్యవసాయదారులైనప్పటికీ దేశ సేవకు మించిన సేవ లేదన్న సంకల్పంతో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కష్టపడి చదవమని ప్రోత్సహిస్తూ చెప్పిన వీరి అన్నగారైన దుబ్బోని బాయి ఆంజనేయులు సివిల్,కానిస్టేబుల్, గా విధులు నిర్వహిస్తున్నారు. వీరి స్ఫూర్తితో వీరి ప్రేరణతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దేశసేవ చేయాలన్న సంకల్పంతో కృషి పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల దేశ సేవ చేసే భాగ్యం కలిగినందుకు మా అన్న, మా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందిఅని.భవిష్యత్తులో కూడా వీరి ప్రేరణతో విధి నిర్వహణలో కూడా బాధ్యత యుక్తముగా పనిచేస్తామని.ఉద్యోగాలకు ఎంపికైనందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు గ్రామ పెద్దలు అన్న డి.బి. ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్ అభినందనలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది.

## విద్యా నిధికి లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే




**మహబూబ్నగర్:** మహ బూబ్ నగర్ విద్యా నిధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కు ను శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యా నిధిని జనవరిలో ప్రారంభించామని, ఆసందర్భంగా విద్యా నిధికి ప్రతి నెలా తనకు వచ్చే జీతం నుంచి లక్ష రూపాయలు విరాళం ఇస్తానని ఆరోజు ప్రకటించానని. విద్యా నిధి ఏర్పాటు చేసిన సందర్భంగా లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశామని, ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును మహబూబ్ నగర్ విద్యా నిధికి జిల్లా కలెక్టర్ గారిని కలిసి అందజేసినట్లు ఆయన చెప్పారు. విద్యా నిధి అనేది మన మహబూబ్ నగర్ పిల్లల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం విద్యాసంస్థల్లో చదివే పిల్లలకు ఈ మహబూబ్ నగర్ విద్యానిధి చాలా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు, విద్యావంతులు, ఉద్యోగులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్నగర్:** మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ సౌజన్యంతో , న్యాక్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు అని ఆయన చెప్పారు. అందుకే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని, నిర్మాణంలో మెలుకువలు నేర్పించేందుకు హౌసింగ్ కార్పొరేషన్ సౌజన్యంతో న్యాక్ ఆధ్వర్యంలో వారికి వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్ కూడా న్యాక్ సంస్థ ద్వారా అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసమే అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా నిర్మాణ రంగంలో కూడా మహిళలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో 40 మంది మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేసి వారికి 1800 రూపాయల స్టైఫండ్ ను చెల్లిస్తూ వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారికి న్యాక్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేస్తారు అని ఆయన చెప్పారు. సిమెంట్ పెల్లల (బ్రిక్స్) తయారీ కోసం వారికి బ్యాంకుల ద్వారా మరియు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి వైద్యం భాస్కర్, ఎఇ కుమార్, న్యాక్ శివ శంకర్, తహసీల్దార్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమీషనర్



**కోరుట్ల మార్చి 28:** మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ వెంకట్రావు పేట్ ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు కమిష నర్ మాట్లాడుతూ సోమవారం ఈ ద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ సం దర్భంగా ముందస్తుగా ఈద్గా మై దానంలో పారిశుధ్య పనులు చేప ట్టడం జరుగుతుందని రంజాన్ పం డుగ రోజు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆ దేశించారు. ఈ కార్యక్రమంలో ఇ న్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,పాల్గొన్నారు

## రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన: జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ,వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని ,పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు .వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ,గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ,నాణ్యతతో సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని పేర్కొన్నారు . అలాగె మియాపూర్ లో ఉన్నటువంటి చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ,ఏసిపి నాగిరెడ్డి ,డి ఈ శ్రీదేవి ,వైద్యాధికారి డాక్టర్ రవి ,ఏఈ ప్రశాంత్ ,ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించాలని రాహుల్ గాంధీని కోరిన గిరిజన సంఘాల శివ నాయక్



**వనపర్తి:** ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన బంజారా సమాజానికి అన్యాయం చేయొద్దని గిరిజన సంఘాలు కోరారు.కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు. ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని కలిసి బంజారా సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరారు తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంఘాలు చాలా స్పష్టంగా తెలంగాణ రాష్ట్ర పరిస్థితులు తెలియజేశారు బంజారా సమాజానికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఓటు వేసిన కమ్యూనిటీ ఏదైనా ఉంది అంటే అది బంజారా కమ్యూనిటీ అని చాలా స్పష్టంగా తెలియజేశారు. కచ్చితంగా మేము సమాలోచన చేసి నిర్ణయం తీసుకొని బంజారా సమాజానికి న్యాయం చేస్తామని, బంజారా సమాజం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నదని వారికి న్యాయం చేయడం మా బాధ్యత అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటేష్ చౌహాన్. గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు అశోక్ రాథోడ్. గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్పతి నాయక్ . బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్. గిరిజన శక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ నాయక్. జాటోత్ ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

- మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా

**కోరుట్ల మార్చి 28:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వె నక్కి తీసుకోవాలని మెట్ పల్లి మ ర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖు తుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనం తరం నల్ల రిబ్బన్ ధరించి శాంతి యుత నిరసనతెలిపారు. అంతకు ముందు బిల్లును వెనక్కి తీసుకు నేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జిద్ లకు,మదరసాలకు, ఖభరస్తాన్ ల కు,ముస్లిం సమాజం యొక్క మత పరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధం గా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవ రణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లు ను వెనక్కి తీసుకోకపోతే ఉద్య మాలు చేపడుతామని హెచ్చరిం చారు.మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్ ,అబ్దుల్ ఇమ్రాన్ మహ మ్మద్ అఫ్రోజ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శనివారం, 29 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

## వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



**న్యూఢిల్లీ 28, :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

------

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన?

## వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు



న్యూఢిల్లీ,**మార్చి 28, :**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# శనగరైతులకు కేంద్రం ఊరట

## దిగుమతులపై 10శాతం సుంకం విధింపు

న్యూఢిల్లీ,**మార్చి 28, :** దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# పాలమూరు-రంగారెడ్డికి జాతీయ ప్రతిపాదన

## తిరస్కరిస్తూ తిప్పి పంపిన కేంద్రం

న్యూఢిల్లీ,**మార్చి 28, :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

## అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ



అమరావతి,**మార్చి 28, :**
ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ సప్లై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..

# ఇక టూవీలర్‌దారులకు రెండు హెల్మెట్లు

## బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన

న్యూఢిల్లీ **మార్చి 28, :**
దేశంలో నిరంతరం రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు, వాహనదారుల ప్రాణాలను కాపాడేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంది. ఈ క్రమంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కొన్ని మార్పులను కూడా తీసుకొస్తోంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. దీని ప్రకారం ఇకపై దేశంలో టూవీలర్లను ఖచ్చితంగా ఐఎస్ఐ సర్టిఫికేషన్ కలిగిన రెండు హెల్మెట్లతో కలిపి విక్రయించాలని పేర్కొన్నారు. ఇదే అమలులోకి వస్తే ద్విచక్రవాహనం కొనే వ్యక్తులకు బండి డెలివరీతో పాటు- రెండు హెల్మెట్లు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి గడ్కరీ ఈ విషయాన్ని దిల్లీలో జరిగిన ఆటో సమ్మిట్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడించారు. ఈ ప్రతిపాదనను దేశంలోని టూవీలర్స్ హెల్మెట్ తయారీదారుల అసోసియేషన్ స్వాగతించింది.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి గడ్కరీ ఆదేశం కీలకమైనదిగా తెలుస్తోంది. దేశంలో చాలా కాలంగా ఎదుర్కొంటు-న్న రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించటానికి ఇది దోహదపడే చర్యగా ఆటో రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఇదే క్రమంలో ఐఎస్ఐ నాణ్యతా ప్రమాణాలు కలిగిన హెల్మెట్లను వాహనదారులు ఉపయోగించేలా ఇది ప్రేరేపిస్తుందని హెల్మెట్ తయారీదారుల సంఘం అభిప్రాయపడింది.

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

## పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,**మార్చి 28, :** జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

# 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన

**అమరావతి,మార్చి 28, :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనుందని తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- ఛైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.

1 నరసపల్లి వెంకటనాయుడు టీడీపీ
2 శ్రీమతి. కోడూరు కళావతి టీడీపీ
3 నర్సీపట్నం రుత్తాల శేఖర్ కుమార్ టీడీపీ
4 పలాస మూల శ్రీనివాసరావు టీడీపీ
5 రంపచోడవరం లోతా లక్ష్మణరావు టీడీపీ
6 సాలూరు ముత్యాల సూర్య నారాయణ టీడీపీ
7 కొత్తవలస చొక్కాకుల మల్లు నాయుడు టీడీపీ
8 పశ్చిమ విశాఖపట్నం తోట శివ ప్రసాద్ టీడీపీ
9 పాలకొండ బిడ్డిక సంధ్యారాణి JSP
10 యలమంచిలి శెట్టి లోవ కుమారి JSP
11 దెందులూరు గారపాటి రామదాస్ టీడీపీ
12 ఏలూరు మామిళ్లపల్లి ప్రభు సారధి టీడీపీ
13 జగ్గంపేట అద్దాల భరత్ బాబు టీడీపీ
14 మండపేట చింతపల్లి రామకృష్ణ టీడీపీ
15 తణుకు కొండేటి శివ టీడీపీ
16 పిఠాపురం వాకాడ దేవిల్లి టిడిపి
17 కాకినాడ రూరల్ కరప ముద్రగడ రమేష్ టీడీపీ
18 గన్నవరం (ఎస్సీ) గన్నవరం వరపుల పద్మ టీడీపీ
19 తాడేపల్లిగూడెం చావల మంగ బాబు టీడీపీ
20 నరసాపురం ఎలమంచిలి భాస్కర్ టీడీపీ
21 గుడివాడ కావూరి ప్రసాద రావు టీడీపీ
22 బంటుమిల్లి వర్రి శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
23 గుడ్లవల్లేరు కాగిత కృష్ణారావు టీడీపీ
24 పామర్రు జె.అర్జునరావు టీడీపీ
25 మంగళగిరి జవది భాను చంద్ JSP
26 నర్సరావుపేట పత్తిపాటి శ్రీకాంత్ టీడీపీ
27 కనిశపాడు కొమ్మడి శేష రమేష్ కోటేశ్వరరావు టిడిపి
28 సత్తెనపల్లి కోట రామారావు JSP
29 గుంటూరు తోట లక్ష్మీ ప్రసన్న టీడీపీ
30 మొవ్వ దోనేల వెంకట రెడ్డి టీడీపీ
31 పిడుగురాళ్ల తీగల శ్రీనివాస్ రెడ్డి టీడీపీ
32 బత్తుల వెంకటేశ్వర రెడ్డి టీడీపీ
33 నందిగామ రజని
34 నగరి డాక్టర్ రజని JSP
35 పీలేరు చుక్కా రమేష్ టీడీపీ
36 యర్రగొండపాలెం జి. ఆనంద్ కుమార్ టిడిపి
37 కనిగిరి కలిమిశెట్టి టీడీపీ
38 GD నెల్లూరు శ్రీమతి. జి. లక్ష్మీదేవి JSP
39 హిందూపూర్ యు. అశ్వత నారాయణ రెడ్డి టీడీపీ
40 కళ్యాణదుర్గం లక్ష్మి JSP
41 రాయదుర్గం బి. లక్ష్మీదేవి JSP
42 అనంతపురం అర్బన్ గుర్రం గారి వెంకట రవీంద్ర టీడీపీ
43 పెనుకొండ అంగల బాబు టీడీపీ
44 పుట్టపర్తి సుంకర లక్ష్మి టీడీపీ
45 కదిరి నాజా సాహెబ్ బి.జె.పి
46 పత్తికొండ నాజా సాహెబ్ BJP
47 ధర్మవరం కురివ మల్లీమల్య టీడీపీ

# ఎంజాయిబుల్ ఎడ్యుకేషన్... లోకేష్ 'నో బ్యాగ్ డే' కీలక లక్ష్యాలివే!



అమరావతి,**మార్చి 28, :**బరువైన బ్యాగులు.. బ్యాగుల నిండా పుస్తకాలు.. చూసేవారికి వెళ్లేది చదువుకోవడానికేనా అనే సందేహాలు.. ర్యాంకుల వేటలో ఈ పుస్తకాల మోతతో.. మస్తిష్కానికి పుస్తకం తప్ప మరో ఆలోచన లేని పరిస్థితులు.. దీంతో బాల్యం అంటే పుస్తకాలు, మార్కులు తప్ప మరొకటి లేకుండా గడిచిపోతున్న వ్యవహారాలు.. ఈ సమయంలోనే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు.బాల్యం అంటే.. కేవలం పుస్తకాల మోత మాత్రమే కాదని.. ఆ మోతలకు, రొటీన్ ఆలోచనలకు స్వస్తి పలికేలా అడుగులు వేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు బ్యాగుల మోత తప్పించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే... నో బ్యాగ్ డే అమలు చేస్తోన్నారు. దీనివల్ల... నెలలో ఒక్క రోజైనా బ్యాగు లేకుండా స్కూలుకు వెళ్లి.. సరికొత్త విషయాలపై అవగాహన, ఆసక్తికి పెంచుకునేలా చేస్తున్నారు.ఈ క్రమంలోనే ప్రతి నెలా మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తున్నారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. నెలలో ఒక రోజు కాదు.. వారంలో ఒకరోజు కచ్చితంగా కేవలం పాఠ్యపుస్తకాల చదువులు మాత్రమే కాకుండా.. ఎన్నో విషయాలపై విద్యార్థి దశలో అవగాహన, ఆసక్తి పెంచుకునేలా ఆలోచన చేశారు. ఈ విషయాన్ని ఇటీవల ఎక్స్ లో వెల్లడించారు.ఇందులో భాగంగా... ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని.. ఇప్పటివరకు మూడో శనివారం మాత్రమే ఉన్న నో బ్యాగ్ డేని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలుచేస్తామని.. ఆ రోజు విద్యార్థులకు క్విజ్ లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.ఇదే సమయంలో... పాఠశాల విద్యలో సమగ్ర సంస్కరణలతో లోకేష్ దూసుకుపోతున్నారనే చర్చ వినిపిస్తోంది. ఈ రకమైన బోధన విద్యార్థులను స్కిల్ టెస్ట్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పెల్ బీ పోటీలు, వృత్తి విద్య, లలిత కళలు, ప్రదర్శన కళలు, మాక్ పార్లమెంట్ సెషన్స్ మొదలైనవాటికి అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ఏపీ విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. నో బ్యాగ్ డే నాడు ఇవన్నీ అమలుచేయనుంది.ఇదే సమయంలో... పాఠశాలల్లో వృత్తి విద్యను చేర్చడం జరుగుతుంది. దీనివల్ల విద్యార్థులకు వివిధ చేతిపనులలో ఆచరణాత్మక అనుభవం లభిస్తుంది. అదేవిధంగా.. ప్రత్యేక విద్యావేత్తలు, కెరీర్ %ు మానసిక ఆరోగ్య సలహాదారులు సామాజిక పరస్పర చర్య, నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించిన పలు వినోద ఆటలతో కార్యకలాపాలను నిర్వహిస్తారు. కేవలం విద్య మాత్రమే కాదు, ప్రతీ విద్యార్థికి నైతిక విలువలు కూడా నేర్పించాలని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మార్గదర్శకాలను అనుసరించి విలువ ఆధారిత విద్యాసెషన్స్ వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందిస్తాయి. ఇవి వారికెంతగానో ఉపయోగపడతాయి.వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పలు ఏకపక్ష విధానాల కారణంగా.. లక్షలాది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తప్పుకున్న పరిస్థితి. వీటికి సంబంధించిన గణాంకాలు ఇప్పటికే లోకేష్ ఏపీ అసెంబ్లీలో వెల్లడించారు! ఈ క్రమంలో... వరుసగా రెండు నుంచి మూడు నెలలు విద్యార్థులు గైర్హాజరైతే.. వారి వివరాలను డ్రాప్ బాక్స్ లో ఉంచారు.ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,94,863 మంది విద్యార్థుల పేర్లను ఈ డ్రాప్ బాక్స్ లో నమోదు చేశారు. అయితే.. 10వ తరగతి ఫెయిల్, ఐటీఐ, పాలిటెక్నిక్ లలో ఉన్న విద్యార్థులను మినహాయించి గత విద్యా సంవత్సరంలో డ్రాప్ అవుట్ అయినవారి సంఖ్య 4,85,662గా తేలింది. ఇదే సమయంలో ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ డ్రాప్ అవుట్స్ కి కారణం అని తేలింది.'అమ్మ ఒడి' అమలు చేశామని, సంక్షేమ కార్యక్రమాలు ఆద్యుతంగా చేశామని చెప్పే గత ప్రభుత్వ హయాంలో 1,75,254 మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా డ్రాప్ అవుట్ అయ్యారనే లెక్కలు చెబుతున్నాయి! తాజా పరిశోధనల్లో 6,178 మంది విద్యార్థులు మరణించినప్పటికీ వారి పేర్లు డ్రాప్ బాక్స్ లోనే ఉన్నాయని చెబుతున్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం, 29 మార్చి 2025



## నేటి యువతే దేశానికి విలువైన సంపద...

- రక్తదానం మహోన్నత కార్యం...అన్ని దానాల్లో కెల్లా గొప్పదానం రక్తదానం...
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు..









**కరీంనగర్,మార్చి28:** యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శుక్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే,దేశ శక్తి యువతే,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు. ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్,రాజ్ గురు,సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి, వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని,అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు. ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని, అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు.ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ, ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్, పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్, నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

## రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(SLTA) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు














**హనుమకొండ, మార్చి 28:** రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ(SLTA) –తెలంగాణ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం విశ్వావసు ఉగాది వేడుకలు స్థానిక సాయి బాబా మందిరంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అడ్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 30 మంది కవులతో కవి సమ్మేళనం, సముద్రాల శ్రీనివాసచార్య చే పంచాంగ శ్రవణం, ముఖ్య అతిథులచే 6 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, 9 మంది తెలుగు, 8 మంది హిందీ, 9 మంది ఆంగ్ల ఉపాధ్యాయుల కు మెమొంటోలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా SLTA రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పదోన్నతుల కల నెరవేరిన మొదటి విశ్వావసు ఉగాది అని, భవిష్యత్తు కార్యాచరణకు విశ్వాసం ఈ ఉగాది నింపింది అన్నారు. 2005లోనే రావాల్సిన పదోన్నతులు 20 సంవత్సరాల పోరాట ఫలితంగా వచ్చాయని ఈ 20 సంవత్సరాల ఆర్థిక నష్టాన్ని భర్తీ చేసే 1/2005 యాక్టును రద్దు చేయించడమే తమ లక్ష్యం అన్నారు. ముఖ్య అతిథి వరంగల్ జిల్లా డీఈవో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా ఉగాది వేడుకలు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందిస్తున్న ఎస్ ఎల్ టి ఏ కృషిని అభినందించారు. అదేవిధంగా హనుమకొండ, వరంగల్ ఏఎమ్ఓ శ్రీనివాస్ రెడ్డి, సుజన్ తేజ్ మాట్లాడుతూ.. ఈ ఉగాది పర్వదినం సంస్కృతిని భాషా సుగంధాలను పరిమళింప చేస్తూ భాషా పరిరక్షణకు కృషి చేస్తున్న తీరును కొనియాడారు. ఎస్ ఎల్ టి ఏ ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్ మాట్లాడుతూ.. భాషోపాధ్యాయల సమస్యల పట్ల అవగాహనతో వాటి పరిష్కారం చూపుటలో ముందంజలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు పోలోజు శ్రీహరి, కానుగుల భద్రయ్య, గుండు రవి, కొండల కృష్ణమూర్తి, గుండారపు శ్రీను, ముడుంబా ప్రవీణ్, అమర్, సిరికొండ కుమారస్వామి, వుట్ల శ్రీనివాస్, జీవివి ప్రసాద్, ఎండి హమీద్, ఎన్ వి శ్రీదేవి, నల్ల మాధవి, పెండ్యాల బ్రహ్మయ్య, హాజీ నూరాన్, చోడవరం చంద్రమోహన్, బండారి అనిల్, మడత భాస్కర్, బుల్లోజు పరిపూర్ణ చారి, లాదే లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, మార్చి 28:** అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ.. ప్రజల మన్ననలను పొందుతూ.. ముందుకు వెళ్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం రంజాన్ మసాన్ని పురస్కరించుకొని రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ రోడ్డులోని కేఎన్ఎన్ ఫంక్షన్ హాల్ లో రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, రాష్ట్రం లోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గం లో అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే నేడు రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లిం లకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజన్ పండుగ

### - వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి










**హనుమకొండ, మార్చి 28:** మనలో సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు, పవిత్ర రంజాన్ మాసాంతం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయతలకు, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాజిపేట లోని జామా మస్జిద్, పారడైజ్ ఫంక్షన్ హాల్ లో కార్పో రేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనతరం ముస్లిం సోదరులకు అడ్వాన్సు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా, మీర్జా అజీజుల్లా బేగ్, సయ్యద్ రజాలి, సుంచు అశోక్, అబు బాకర్, మొహమ్మద్ యూనస్, తహశీల్దార్ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులను పరిశీ లించిన కమీషనర్

**కోరుట్ల మార్చి 28:** మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ వెంకట్రావుపేట్ ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు కమిష నర్ మాట్లాడుతూ సోమవారం ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పండుగ సం దర్భంగా ముందస్తుగా ఈద్గా మై దానంలో పారిశుధ్య పనులు చేప ట్టడం జరుగుతుందని రంజాన్ పం డుగ రోజు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆ దేశించారు. ఈ కార్యక్రమంలో ఇ న్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,పాల్గొన్నారు





## మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్నగర్,మార్చి 28:** మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ సౌజన్యంతో , న్యాక్ ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు అని ఆయన చెప్పారు. అందుకే ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని, నిర్మాణంలో మెలుకువలు నేర్పించేందుకు హౌసింగ్ కార్పొరేషన్ సౌజన్యంతో న్యాక్ ఆధ్వర్యంలో వారికి వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్ కూడా న్యాక్ సంస్థ ద్వారా అందిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసమే అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. అందులో భాగంగా నిర్మాణ రంగంలో కూడా మహిళలను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో 40 మంది మహిళా సంఘాల సభ్యులను ఎంపిక చేసి వారికి 1800 రూపాయల స్టైఫండ్ ను చెల్లిస్తూ వారికి నిపుణులచేత శిక్షణ ఇప్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శిక్షణ పొందిన వారికి న్యాక్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేస్తారు అని ఆయన చెప్పారు. సిమెంట్ పెల్లల (బ్రిక్స్) తయారీ కోసం వారికి బ్యాంకుల ద్వారా మరియు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి వైద్యం భాస్కర్, ఎఇ కుమార్, న్యాక్ శివ శంకర్, తహసీల్దార్ సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు



# రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టిన బిజెపి...

**● ఎన్నికల ముందు కోతలు.. ఎన్నికల తర్వాత ఎగవేతలు... ● మోసాల పునాదిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది... ● రుణమాఫీపై ప్రభుత్వం శ్వేత పత్రంవిడుదలచేయాలి.ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి... ● రుణమాఫీ 30 పైసలు ఇచ్చి, 70 పైసలు ఎగ్గొట్టారు... ● కుంటి సాకులతో కోతలు పెడుతున్నారు.. రైతులను గోసపెడుతున్నారు.**


**● రైతు భరోసా,వ్యవసాయ కూలీలకిస్తామన్న ఆత్మీయ భరోసా ఏమైంది..? ● రైతు బోనస్‌ను బోగస్ ప్రక్రియగా మార్చారు... ● దీక్షలో బిజెపి నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు....**





**కరీంనగర్,మార్చ్28:**రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, రైతు రుణమాఫీ, ఫసల్ బీమా యోజన అమలు, రైతు భరోసా,అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి దీక్షా కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి, ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణమాఫీ చేయలేదన 70% మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు.రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలియజేయాలని,ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కూడా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు రూ. 15వేలు ఇస్తామని , నేడు అధికారంలోకి వచ్చాక 12 వేలు ఇస్తామని మాట మార్చిందన్నారు. రైతు భరోసా నేటికీ చాలామంది రైతులకు రైతు పెట్టుబడి సాయం అందలేదని, కాలయాపనతో రైతులను తీవ్ర ఇబ్బంది గురిచేస్తుందన్నారు. అలాగే రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని నేటికీ ఎంతమంది రైతు కూలీలకు సహాయం అందించారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో మేల్కొని, నేడు కేవలం ఒక సన్న వడ్లకే బోనస్ ఇస్తామని , ఆ అంశాన్ని పూర్తిగా బోగస్ ప్రక్రియగా మార్చిందన్నారు. రైతులకు తక్షణం బోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎండలు మండిపోతుండడంతో, పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడడంతో రైతుల పంటలు ఎండిపోయి, నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదా...? రైతులను ఆదుకునే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో కేంద్రం ఇచ్చే సాయం రైతులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుంద న్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన లేదు, పంటల బీమా లేదు, రైతు బీమా అందడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 2320 కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులకు అండగా నిలుస్తుంది, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉందన్నారు . క్వింటాలుకు కనీస,మద్దతు ధరతో పాటు హమాలీ చార్జెస్, ట్రాన్స్పోర్ట్ చార్జెలు,ఐకెపి సెంటర్లు, రైతు సంఘాలు , మార్కెట్ యార్డులకు కమిషన్, గోడౌన్ చార్జీలు, ప్రభుత్వ అధికారులకు చార్జీలు, వడ్ల బస్తాలకు, గన్ని బ్యాగులకు, సూతిల్ దారానికి అయ్యే ప్రతి పైసా కేంద్రమే భరిస్తుందన్నారు. పంటను సక్రమంగా కొనుగోలు చేయాల్సిన అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల సమయంలో అనేక ఆంక్షలు, కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతూ , నష్టపెడుతుందన్నారు.రైతుల సమస్యల ను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని,దొందు దొందేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి, కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్,రాష్ట్ర నాయకులు బాస సత్యనారాయణ, గుగ్గిలపు రమేష్,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి, బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి,ఎర్రబెల్లి సంపత్ రావు ,బొంతల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి,చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్, కటకం లోకేష్ ,ఎన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, ఉప్పరపల్లి శ్రీనివాస్ తాజా మాజీ కార్పొరేటర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు, మోర్చల బాధ్యులు,మండల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకుల తో పాటు రైతులు పాల్గొన్నారు.

## గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్...





**మానకొండూర్,మార్చి28:** శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందం కి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో " సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుం బంలో జన్మించి,కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి.హెచ్ డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు...

**● అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన..**

**గోదావరిఖని:మార్చి28:** రామగుండం మోడల్ స్కూల్లో శుక్రవారం వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి సదానందం అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఈ వేడుకలలో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్గాం మండల తహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, మండల విద్యాధికారి కె ఏకాంబరం హాజరై మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఉన్నత ఆలోచనలతో ముందుకు వెళితే భవిష్యత్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని సూచించారు. ఈ సందర్భంగా పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె శ్రీనివాస్, సి సబిత, ఎం రాజ్ కుమార్, సిహెచ్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

**● ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవి వరకు తాగునీటిని ఎలా సరఫరా చేస్తారు... ● డ్యాం నుండి కిందికి నీటిని వదులుతూ డే బై డే తాగునీటిని అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.. ● డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి.. ● ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు.. ● మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు వ్యాఖ్యలు..**



**కరీంనగర్,మార్చ్28:** లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ, కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని, ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే,రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు, తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే,డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు, కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ సేఫ్..

**- శభాష్ 108 సిబ్బంది..!**

**గోదావరిఖని:మార్చి28:**రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని సప్తగిరి కాలనీ కి చెందిన బండి పద్మ(26) భర్త వెంకటేష్ అను గర్భవతికి 3వ కాన్పు మహిళకు శుక్రవారం పురిటినొప్పులు ఎక్కువ కావడం తో 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది వెంటనే స్పందించి బాధితురాలి ఇంటి వద్దకు హుటా హుటిన చేరుకున్నారు. అప్పటికే సమయం మించి పోవడం వలన ఈఆర్సిపి డాక్టర్ సూచన మేరకు ఇంటి వద్దనే సాధారణ ప్రసవం చేశారు. ఆ తల్లి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తదుపరి చికిత్స కొరకు వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. సరైన సమయంలో స్పందించి ప్రసవం చేసిన 108 సిబ్బంది ఈఎంటి కోడూరి రవీందర్, పైలెట్ తోట రాజేందర్ లకు కుటుంబ సభ్యులు, పలువురు ధన్యవాదాలు తెలిపారు.



# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మాక్సిం గోర్కే 157వ జయంతి



**కాప్రా, మార్చి 28 :** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మాక్సిం గోర్కే 157 వ జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం 28 3 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాక్సిం గోర్కే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మాక్సిం గోర్కి రాసిన రచనలు ప్రపంచాన్ని విప్లవపదంలో తీసుకువెళ్లడానికి కృషి చేశాయని చెప్పారు. ఆయన రాసిన అమ్మ నవల ప్రపంచంలోనే అన్ని భాషల్లోనూ అనువాదమై అనేక ముద్రణలు జరిగాయని అన్నారు. మాక్సిం గోర్కే కడు పేదరికంలో జన్మించి పడరాని కష్టాలు అనేకం పడ్డారని చివరకు నేల మాళిగలలో కార్మికుడిగా పనిచేసి దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించారని చెప్పారు. చివరకు తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య కూడా ప్రయత్నించారు. కానీ గురి తప్పి గుండెకు బదులు ఊపిరితిత్తుల కొంత భాగానికి తగలడం వల్ల బతికి బయటపడ్డారు. ఆ తర్వాత కూడా వలస కార్మికుడిగా జీవితం సాగించి అనేక కష్టాలతో జీవితాన్ని కొనసాగించాడని అన్నారు. దానివలన ఆత్మ నూన్యతకు బదులు చైతన్యం తెచ్చుకొని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు అనేక రచనలు చేసి ఆనాటి సామాజిక అంశాలను గొప్పగా చెప్పారని చెప్పారు. లెనిన్ పరిచయంతో గొప్ప మార్పు వచ్చి విప్లవోద్యమాలకు ఆకర్షితుడై సమసమాజ నిర్మాణం కోసం కృషి చేసారని చెప్పారు. 1902లో కార్మిక పోరాటంలో సమ్మె కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అమ్మ నవల రచించారని అన్నారు. ఆ పాత్ర సజీవంగా నిలిచి ప్రపంచంలోనే అనేకమంది కమ్యూనిస్టులను తయారు చేసిందని అన్నారు. వారు చేసిన కృషి ప్రపంచానికి ఎంతో మేలు చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, గద్దె నరసింహారావు ప్రసంగించారు. అనంతరం మాక్సిం గోర్కి చిత్రపటానికి సభికులందరూ పూలని వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జి శివరామకృష్ణ, శ్రీమన్నారాయణ, గద్దె నరసింహారావు, రుక్కయ్య, వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, గౌస్య, అంజలి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రిలో మొబైల్ అల్ట్రా సౌండ్ మెషీన్ సీజ్...



**కరీంనగర్ టౌన్ మార్చి 28:** కరీంనగర్ లోని శ్రీలత మెటర్నిటీ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో మొబైల్ ఆల్ట్రా సౌండ్ మెషీన్ సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఫర్టిలిటీ కేంద్రాల్లో స్పెషల్ డ్రైవ్ టీం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో శ్రీలత హాస్పటల్లో పర్మిషన్ లేకుండా మొబైల్ అల్ట్రా సౌండ్ మెషీన్ నిర్వహిస్తుండగా సీజ్ చేశామన్నారు.

## పరామర్శ..



**చిట్యాల, మార్చి 28 :** చిట్యాల మండల కేంద్రంలోని శనిగరకు మొగిలి ,శనిగరపు భద్రయ్య (టీచర్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఈవో ఆఫీస్ లో డి సి ఈ బీ సెక్రటరీ గారి తల్లి పరమపదించి సంవత్సరము గడిచి నందున ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ మరియు టీపీసీసీ సభ్యులు దొబ్బెట రమేష్.., జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య. పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ నాయకులు బొమ్మ కిరణ్ చిలుముల మొగిలి., క్యాతం మార్కండేయ. అరగొండ రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో అక్షర విద్యార్థుల ప్రతిభ


**- బాగా చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి**
**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు, మార్చి 28 :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ (JNV) ఫలితాలలో అక్షర హై స్కూల్-గోపాలరావు పేట 3-ముగ్గురు విద్యార్థులు ర్యాంక్ లు సాధించి సీట్లు పొందారు. ఇద్దరు 6 వ తరగతి లో మోక్షశ్రీ (HT NO: 35889 12), T.చైత్ర (HT NO::3588639), ఒక్కరు 9 వ తరగతికి గాను వేదశ్య (HT NO: 337318) సీట్లు సాధించారు.వీరిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యార్థులకు పూల గుచ్ఛం ఇచ్చి స్వీట్స్ తినిపించి అభినందించారు.బాగాచదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమములో విద్యార్థులు కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్ ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణిలో రోస్టర్ విధానం అమలు పరచాలి

**గోదావరిఖని:మార్చి 28 :** బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ రామగుండం1 ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో రోస్టర్ విధానము అమలు, దాని ప్రాముఖ్యత, దాని వలన లాభాలు, బీసీలకు రావాల్సిన హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆర్జీ1 ఏరియా ప్రెసిడెంట్ వసంత్ కుమార్ అధ్యక్షత వహించగా పెరుమాళ్ళ శ్రీనివాస్ ఆర్జీ1 ఏరియా బీసీ లైసెన్స్ ఆఫీసర్ పర్యవేక్షణలో వుట్ల దేవాచారి జనరల్ సెక్రెటరీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బీసీ లైసెన్స్ ఆఫీసర్ బెల్లంపల్లి మధు కుమార్, ఏ. నవీన్ కుమార్, చిందం శ్రీనివాస్, రంజిత్ ముడతనపల్లి ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.



## ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయాలి...

**● మంత్రి తుమ్మెలను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి.**



**హైదరాబాద్,మార్చ్28:** రైతులకు మేలు చేకూర్చే విధంగా రాయితీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లు విరివిగా మంజూరు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. చిన్న, సన్నకారు రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లతోపాటు డ్రిప్ పరికరాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా మానకొండూర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యగల మండలాల్లో బిందు సేద్యాన్ని ప్రోత్సహించేలా పరికరాలు అందించాలని కోరారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర్ల సేద్యం) మాత్రమే రైతులకు ప్రత్యామ్నాయ మార్గమని, అందుకే వీటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని ముఫ్తి ఫియాస్ నిరసన గళం...



**కరీంనగర్ టౌన్, మార్చి 28:** అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జమియతుల్ ఉలేమా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ నల్ల రిబ్బన్ ను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈచట్టం తేవడానికి కొత్త కుట్రలు చేస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యావత్తు ముస్లింలందరూ, వర్గ విభేదాలను పక్కనపెట్టి, అందరూ ఏకతాటిపైకి వచ్చి చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

## బర్త్డే రోజు హత్యకు గురైన ప్రేమికుడు సాయికుమార్...



**పెద్దపల్లి జిల్లా,మార్చి28:** పెద్దపల్లి జిల్లా ముప్పిరితోట గ్రామానికి చెందిన ఓ యువతిని సాయికుమార్, అనే యువకుడు ప్రేమించాడు. వారి సామాజిక వర్గాలు వేరు కావడంతో యువతి తండ్రి సాయి కుమార్‌ను పలు మార్లు హెచ్చరించాడు. కాగా గురువారం సాయికుమార్, బర్త్ డే కావడంతో సాయికుమార్ రాత్రి స్నేహితులతో వేడుకలకు సిద్ధమైన సమయంలో మాటు వేసిన అమ్మాయి తండ్రి గొడ్డలితో దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలైన సాయికుమార్‌ను స్నేహితులు, బంధువులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున యువ కుడు మృతి చెందాడు. ప్రేమించిన పాపానికి పరువు హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ విచారణ చేపట్టారు. గ్రామంలో ఘర్షణ తలెత్తకుండా పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు.యువతి తండ్రి చేతిలో హత్యకు గురికావడంతో స్నేహితులు జీర్ణించుకోలేక పోతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆంధ్రజ్యోతి మాజీ విలేఖరి యాకూబ్ జాని మృతి పట్ల బయ్యారం ప్రెస్ క్లబ్ దిగ్భ్రాంతి..



**గార్ల, బయ్యారం, మార్చి 28 :** జంట మండలాలైన గార్ల, బయ్యారం సీనియర్ పాత్రికేయ మిత్రుడు, ఒకప్పటి రెండు మండలాల ఉద్యమ స్ఫూర్తికి అహర్నిశలు కృషి చేసిన జర్నలిస్ట్ యాకూబ్ జాని అకాల మరణం పట్ల బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సౌమ్యత, సహనశీలి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా అధికారులకు, పాలకులకు తెలుపుతూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపన పడుతూ అప్పటి ప్రభుత్వాల పథకాలను, ప్రజలకు అందించడంలో తన పత్రిక రిపోర్టింగ్ ద్వారా ఎనలేని కృషి చేశారని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ధనార్జనే ధ్యేయం అని కాకుండా రూపాయి ఆశించకుండా వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ ప్రజల మన్ననలు పొందుతూ రంజాన్ వేళలలో ఎండల తీవ్రత తట్టుకోలేక అకాల మరణం పొందిన కామ్రేడ్ యాకూబ్ జానీ నేటి వరకు పత్రిక ధర్మమే ధ్యేయంగా పనిచేస్తూ తనువు చాలించడం పట్ల రెండు మండలాల ప్రజలు ముఖ్యంగా సహచర మిత్రులు, వివిధ సంస్థల్లో పనిచేసిన జర్నలిస్టు లు, తన స్ఫూర్తితో పని చేస్తున్న నేటితరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకం. కానీ ఆర్థిక లోటు వలన తన కుటుంబానికి తను పాత్రికేయ రంగం లో ఉంటున్న నాటి నుండి నేటి వరకు కుటుంబ భారాన్ని మోస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఇప్పటికైనా వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని ,మరణించిన ఆ జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని ఉమ్మడి మండలాల జర్నలిస్టు కోరుతున్నారు.గార్ల లో రైటర్ గా ఎన్నో పంచాయతీలకు తీర్పు కాగితాలు వ్రాసిన యాకూబ్ గారు రంజాన్ చివరి శుక్రవారం నాడు మరణించినాడు మానుకోటలో గార్ల మండల ప్రజలకు తెలియజేస్తున్నాం

## డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు







**హైదరాబాద్,మార్చ్28:** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యు జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యు జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యు జే ఐ రాష్ట్ర అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జి పట్టిలతో నిరసన ర్యాలీ



**అల్గునూర్,మార్చి28:** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ, శుక్రవారం నమాజ్ తర్వాత అల్గునూరు, 8వ



డివిజన్లలో, మౌలానా అజ్మత్ అలీ, మౌలానా అబూ తల్హా, నవీద్, ఖ్వాజా, ఫయాజ్ ఉద్దీన్, అఫ్రోజ్, హాఫిజ్ ఫహ్ద్ ఉద్దీన్, సాదిక్, అబ్దుల్ ఇమ్తియాజ్ లు తమ చేతులపై నల్ల పట్టీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ద్వారా వక్ఫ్ భూములను వ్యక్తిగత వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కుట్రలు పన్ని చేస్తున్నదని వారు ఆరోపించారు. వారు ఈ చట్టాన్ని రద్దు చేయాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరసనలు తీవ్రతరమవుతాయని హెచ్చరించారు. కరీంనగర్‌లోని అన్ని ముస్లిములు మతపరమైన విభేదాలను పక్కన పెట్టి, ఐక్యంగా, అప్రమత్తంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని గుంపుగా ఎదిరించాలని కోరారు.వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా భవిష్యత్తులో చేపట్టే ఉద్యమాలలో విస్తృతంగా పాల్గొని, కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు ప్రస్తావించారు.

## ఉగాది!

**● ఉగాదిన పంచాంగ శ్రవణం కన్నా, రాజ్యాంగ పఠనం మిన్న!**


**● కవి, గొడుగు యాదగిరి రావు**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మార్చి 18:**వసంత కాలం ఆగమనమే ఉగాది ప్రకృతి పరవశించి ఆనందాన్ని ఇచ్చేది సకల జీవరాసుల సౌభాగ్యం కొరకు అరుదించే తెలుగువారి అద్భుత పండగ ప్రకృతిని ఆరాధించి ఆనందించే జనులకు గ్రహరాశుల కదలిక పేరిట పంచాంగ శ్రవణం పరాన బుక్కుల కపట మోసపూరిత భాషణం ఆనందాలకు బదులు భవిష్యత్తుపై దిగులు పరాన బుక్కుల ప్రవచనాలలో కొన్ని గ్రహాలే కావు సూర్యుడు గ్రహం కాదు నక్షత్రం, చంద్రుడు ఉపగ్రహం,గ్రహాల జాబితాలో భూమికి అసలే చోటు లేదు రాహువు కేతువు అసలు గ్రహాలే కావు అవి వారి సృష్టి తెలుగువారికి ఉగాది నూతన సంవత్సర ప్రారంభం ప్రతి ఒక్కరూ ఆనందంగా సకల రుచుల ఉగాది పచ్చడి సేవించి,కుటుంబాలు కుటుంబాలుగా ఆనందించాల్సిన పండగ రోజును దండగగా చేయుట కొరకు పరాన్న బుక్కుల కుట్ర కేరళ వారి ఓనం పండుగ లాగా తెలుగు వారందరి ఉగాది పండుగ విప్రుల ప్రేరణతో మతానికి అంటగట్టి కుంచింప చేశారు పంచాంగం ఒక బూటకం, ప్రజలను మోసం చేసే నాటకం, నేలపై తెలుగు వారందరూ ఆనందంగా జరపాలి, భారతావని నిచ్చెన మెట్ల సంస్కృతితో కునారిల్లింది.భారత రాజ్యాంగంతో ప్రజలందరికీ సమానత్వం చూపింది ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టింది రాజ్యాంగ పీఠిక ఉగాదిన పంచాంగ శ్రవణం కన్నా, రాజ్యాంగ పఠనం మిన్న అని బోధించాలి అని తన కవిత్వంలో తెలంగాణ సంస్కృతిక స్ఫూర్తి బాధ్యులు, కవి, గొడుగు యాదగిరి రావు అన్నారు.

# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు




సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷–ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్ఛీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం, తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.



# మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

**● వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్**

**న్యూఢిల్లీ,మార్చి28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3–4 తేదీల్లో థారులాండ్ ఆతిధ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు– భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4–6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు– భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు– విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది.థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. వాణిజ్యం, పెట్టు–బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

**● వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు**

**న్యూఢిల్లీ,మార్చి28:**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు– ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.



# న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు

న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్ధం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు.అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది.హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు



పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్సీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులే అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మార్కండేయ కట్జూ గతంలో వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది.అలహాబాద్ హైకోర్టులోని న్యాయమూర్తుల్లో అవినీతికి పాల్పడుతున్న వారి వివరాలను బయటపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జస్టిస్‌వర్మ కూడా అలహాబాద్ హైకోర్టులో పనిచేసినప్పుడు ఒక ప్రయివేట్ సుగర్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కయి ఒక ప్రయివేట్ బ్యాంకు రుణాల భాగోతంలో పాలు పంచుకున్నారని ఆరోపణలు 2018 లో వచ్చాయి. ఆనాడు అలహాబాద్ హైకోర్టు కూడా జస్టిస్ వర్మపై విచారణకు పూనుకుంది. ఈ కారణం వల్లనేమో జస్టిస్ వర్మ భాగోతం తెలిసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌వర్మను తమ వద్దకు బదిలీ చేయరాదన్న డిమాండ్‌తో ఆందోళన సాగిస్తున్నారు. ఈ సంఘటన తనను ఎంతగానో బాధపెట్టిందని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్, జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై చర్చించడానికి పార్టీల ఫ్లోర్‌లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలీజియమ్ వ్యవస్థ లోని లోపాలను తీర్చిదిద్దడానికి జాతీయ న్యాయనియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి) చట్టాన్ని తిరిగి అమలు లోకి తీసుకురావలసిన అవసరాన్నిప్రస్తావించారు.కార్య నిర్వాహక , న్యాయవ్యవస్థ, శాసనసభలు ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటీ పడుతున్నట్టు భావించరాదని సూచించారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించే ఈ చట్టాన్నిపార్లమెంట్ ఉభయ సభలూ 2014 లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించినా 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంలో బంధుప్రీతి, పక్షపాతం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ఎన్‌జెఎసి చట్టాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారు. 2018 నుంచి గత ఏడేళ్లలో వివిధ హైకోర్టుల్లో నియామకమైన జడ్జీల్లో 78 శాతం ఉన్నత కులాలకు చెందినవారేనని గత వారం పార్లమెంట్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం గమనార్హం. న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి, ప్రతిష్ఠ దెబ్బతినడానికి కొందరు న్యాయమూర్తుల తీరుతెన్నులే కారణమవుతోంది. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులు మరే పదవిని ఆశించరాదని 1958 లోనే లా కమిషన్ సూచించినప్పటికీ ఆ సూచనలు బేఖాతరు అవుతున్నాయి. జస్టిస్ రంజన్ గగోయ్ తన పదవీ విరమణ కాగానే రాజ్యసభ పదవి వరించింది. అలాగే జస్టిస్ అబ్దుల్ నజీర్ పదవీ విరమణ కాగానే గవర్నర్ అయ్యారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే న్యాయ వ్యవస్థపై ప్రజల్లో , న్యాయార్థుల్లో ఎంతవరకు పారదర్శకత, నమ్మకం, గౌరవం కలుగుతుందో ఆలోచించాల్సిందే !

# ధోని వల్ల సీఎస్కే ఆటగాళ్లు ఇలా ఇబ్బంది పడుతున్నారు!

● అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు



ఎంఎస్ ధోనికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతని ఆట చూసేందుకు కొన్ని లక్షల మంది స్టేడియానికి వస్తుంటారు. తాజాగా ఐపీఎల్ 2025లో కూడా ధోని కోసమే స్టేడియానికి వస్తున్న వాళ్లు, టీవీల ముందు కూర్చుంటున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. శుక్రవారం ఆర్సీబీతో సీఎస్కే చెపాక్ వేదికగా మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ధోని కారణంగా సీఎస్కే ఆటగాళ్లు చాలా ఇబ్బందికి గురి అవుతూ ఉంటారని, ఇది చాలా కాలంగా జరుగుతుందని, ఎవరూ దీని గురించి బహిరంగంగా చెప్పరని, కానీ, లోపల మాత్రం కుమిలిపోతుంటారంటూ రాయుడు పేర్కొన్నాడు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వైరల్‌గా మారాయి. ధోని అంటే సీఎస్కే, సీఎస్కే అంటే ధోని అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ధోనిని చూసే 90 శాతం మంది సీఎస్కే టీమ్‌కు సపోర్ట్ చేస్తారు. అతి ఆ ప్రేమ కొన్ని సందర్భాల్లో లైన్ దాటుతుందనే ఉద్దేశంతో రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలె ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోని బ్యాటింగ్‌కు వచ్చాడు ఓ రెండు బంతులు ఎదుర్కొని, రన్స్ ఏమీ చేయకుండా నాటౌట్‌గా నిలిచాడు. మరో ఎండ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని, చివర్లో ఒక సిక్స్‌తో రచిన్ రవీంద్రా మ్యాచ్‌ను ముగించాడు. ఇది ధోని అభిమానులకు కోసం తెప్పించింది. చివర్లో ధోనికి స్ట్రైక్ ఇవ్వకుండా మ్యాచ్ ఎందుకు ముగించావ్ అంటూ రచిన్ రవీంద్రాను సీఎస్కే అభిమానులు తిట్టడం స్టార్ట్ చేశారు. ఇలాంటి వింత అనుభవాలు గతంలో చాలా మంది సీఎస్కే ఆటగాళ్లకు ఎదురైనట్లు రాయుడు పేర్కొన్నాడు. ధోని బ్యాటింగ్ చూసేందుకు అప్పటి వరకు ఆడుతున్న ఆటగాళ్లు అవుట్ అవ్వాలని కూడా సీఎస్కే అభిమానులు కోరుకుంటారు, అందుకోసం స్టేడియంలో గట్టిగా అరుస్తారు కూడా అంటే వెల్లడించాడు. ఇది చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నాడు. అయితే.. ధోనిని వాళ్లు ఇంతలా ప్రేమించడంలో తప్పేమి లేదని, సీఎస్కే టీమ్‌ను నిర్మించడంలో ధోని ఎంతో కష్టపడ్డాడని, ఇన్నేళ్ల నుంచి సీఎస్కేను ఒక సక్సెస్‌ఫుల్ టీమ్‌గా తీర్చిదిద్దాడంటూ రాయుడు వెల్లడించాడు.

# 2 మ్యాచ్ ల్లోనే 6 వికెట్లతో పర్పుల్ క్యాప్

● సత్తా చాటుతున్న శార్దూల్ ఠాకూర్

శార్దూల్ ఠాకూర్.. ఈ సీజన్ లో ఈ పేరు టాక్ ఆఫ్ ద టౌన్ మాదిరిగా అయిపోయింది. నిజానికి గత ఐదు నెలలుగా తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు అనుభవించాడు. గోడకు కొట్టిన బంతిలా ఎగిసి, రివ్వున దూసుకొచ్చాడు. అభిమానులు ముద్దుగా లార్డ్ అని, మ్యాన్ ఆఫ్ గోల్డెన్ ఆర్మ్ అని శార్దూల్ ను పిలుచుకుంటారు. గతంలో కీలకదశలోతన వికెట్లు తీయడం, పరుగులు చేయడంతో ఆపేరు వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన బౌలర్ గా నిలిచి, పర్పుల్ క్యాప్ హోల్డ్ చేస్తున్నాడు. అలాంటి ఆటగాడిని గత ఏడాది జరిగిన వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయలేదంటే ఆశ్చర్యమే. ఆ తర్వాత రీప్లేస్ మెంట్ గా లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చి, ఏకంగా కెరీర్ బెస్ట్ ను కూడా నమోదు చేశాడు. తన జర్నీ వింటుంటునే స్ఫూర్తి దాయకం. 33 ఏళ్ల శార్దూల్.. ఏడాదిన్నర కిందటి వరకు టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగానే ఉండేవాడు. అయితే ఆ తర్వాత గాయాలు, ఫామ్ కోల్పోవడంతో జట్టులో నుంచి చోటు కోల్పోయాడు. డిసెంబర్ 2023 తర్వాత తను జాతీయ జట్టు తరపున ఆడలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం క్రమం తప్పకుండా పాల్గొంటూ తన స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకున్నాడు. కీలకదశలో వికెట్లు తీయడంతోపాటు బ్యాటర్ గా కూడా ధాటిగా ఆడగల సిసలైన ఆల్ రౌండర్ గా తన పట్టును మరింత పెంచుకున్నాడు. ఇక గతేడాది కచ్చితంగా శార్దూల్ ను ఐపీఎల్ జట్లు కొనుగోలు చేస్తాయని భావించినా, ఆఖరిని అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే దేశవాళీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, రంజీట్రోఫీలో సత్తా చాటి అందరి ఫోకస్ లో పడ్డాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ చేయనుండటంతో అతని గురించి కొన్ని ఫ్రాంచైజీలు ఆలోచించాయి. ఇక, ఈ దశలో కౌంటీలో ఆడటం కోసం ఎస్సెక్స్ తో ఆల్మోస్ట్ ఒప్పందం కుదుర్చుకునే దశలో శార్దూల్ కు అనుకోని ఆఫర్ వచ్చింది. లక్నో మెంటార్, దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్.. ఫోన్ చేసి, లక్నో తరపున ఆడేందుకు సిద్ధంగా ఉండాలని, రీప్లేస్ మెంట్ గా తనను తీసుకుంటామని చెప్పాడు. ఇక ఐపీఎల్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ట్రైనింగ్ సెషన్లకు శార్దూల్ హాజరయ్యి, జట్టులో భాగమయ్యాడు. రూ.2 కోట్ల బేస్ ధరకు తనను లక్నో కొనుగోలు చేసింది. ఇక తొలి మ్యాచ్ లో ఢిల్లీపై రెండు వికెట్లు తీసిన శార్దూల్, పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న సన్ రైజర్స్ పై విశ్వరూపం ప్రదర్శించాడు. కెరీర్ బెస్ట్ (4-34)తో సత్తా చాటి, ఓవరాల గా ఆరు వికెట్లతో పర్పుల్ క్యాప్ ను సొంతం చేసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా తను హాట్ టాపిక్ అయ్యాడు. నిజానికి లక్నో బౌలింగ్ లైనప్ గాయాల కారణంగా బలహీన పడింది. తొలి మ్యాచ్ లో అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్, మయాంక్ యాదవ్, ఆకాశ్ దీప్ సింగ్ లాంటి ప్లేయర్లు పాల్గొనలేదు. ఇందులో మోసిన్ ఖాన్ గాయంతో టోర్నీకి దూరం కాగా, అతని ప్లేస్ లో శార్దూల్ వచ్చాడు. ఇక రెండో మ్యాచ్ లో అవేశ్ కూడా రావడంతో లక్నో బౌలింగ్ బలపడింది. మొత్తానికి ఒకదశలో అన్ సోల్డ్ గా మిగిలి, పట్టుదలతో తిరిగి ఐపీఎల్ ఆడుతున్న శార్దూల్.. లక్నోకు పెద్ద దిక్కుగా మారడంపై పలువురు ప్రశంసిస్తున్నారు.



# పంత్‌ను హగ్ చేసుకున్న లక్నో ఓనర్

ఐపీఎల్లో కొన్ని జట్లతోపాటు వాటి యజమానులు కూడా అభిమానుల మనసులో అలా ఉండిపోతారు. తమ జట్ల మ్యాచ్ లు జరుగుతున్న వేళ, వాటిని చూడటానికి వచ్చి, మీడియాలో ఎక్కువగా దర్శనమిస్తుంటారు. ముంబై ఇండియన్స్ ఓనర్లు నీతా, ఆకాశ్, అనంత్ అంబానీ, పంజాబ్ కింగ్స్ ప్రీతి జింటా, సన్ రైజర్స్ హైదరాబాద్ కావ్యా మారన్, కోల్కతా నైట్ రైడర్స్ షారూఖ్ ఖాన్ లతోపాటు లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాలు తరుచూ మ్యాచ్ జరిగే స్టేడియాల్లో కనిపిస్తుంటారు. అయితే, సంజీవ్ గోయెంకాది మాత్రం కాస్త డిఫరెంట్ స్టైల్. తన జట్టు చెత్త ప్రదర్శన చేస్తే ఆటగాళ్లను మందలించడంలో ముందుంటాడు. గతంలో రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టును హోల్డ్ చేసినప్పుడు ఎంఎస్ ధోనీని కెప్టెన్సీని నుంచి తప్పించి సంచలనం రేకెత్తించాడు. అలాగే గతేడాది అయితే సంజీవ్ వ్యవహారశైలిపై విమర్శలు ఎదురయ్యాయి. సన్ రైజర్స్ చేతిలో ఘోర పరాజయం ఎదురైనప్పుడు, మైదానంలోనే అప్పటి లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ ను కడిగిపారేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. తాజాగా లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోవడంతో కెప్టెన్ రిషబ్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ లకు తను క్లాస్ తీసుకున్న సీన్ కూడా వైరలయ్యాయి. అయితే గురువారం ఎస్ఆర్ హెచ్ పై లక్నో ఘన విజయం సాధించడంతో సంజీవ్ తనలోని మరో కొణాన్ని బయటకు తీశారు. లక్నో మ్యాచ్ గెలిచే పొజిషన్లో ఉండటంతో కెమెరాలన్నీ సంజీవ్ వైపే ఫోకస్ పెట్టాయి. ఆయన కూడా తన హావభావాలను ఏమీ దాచుకోలేదు. సంతోషంగా చిల్ అవుతూ కనిపించారు. ఇక మ్యాచ్ ముగిశాక, చిరునవ్వులు చిందిస్తూ, ఆటగాళ్లను అభినందించడానికి మైదానంలోకి ఉల్లాసంగా వచ్చారు. నేరుగా పంత్ దగ్గరికి వెళ్లి అతడిని హగ్ చేసుకుని తన అప్యాయతను పంచారు. తాజాగా దీనికి సంబంధించిన క్లిప్పింగ్స్ సోషల్ మీడియాలో వైరలయ్యాయి. సంజీవ్ ను ఆనందంలో ముంచెత్తిన పంత్ ను అభినందిస్తూ అభిమానులు పోస్టు పెడుతున్నారు. చాలామంది వాటికి తమకు తోచిన రీతిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక గురువారం ఉప్పల్ మైదానంలో జరిగిన మ్యాచ్ లో ఫేవరెట్ గా బరిలోకి దిగిన సన్ రైజర్స్ బొక్క బోర్లా పడింది. బ్యాటర్ల నిర్లక్ష్యపూరిత షాట్లతో వికెట్లు పారేసుకోవడంతో సీజన్ లో తొలి ఓటమి రుచి చూసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ బ్యాటర్లు అనుకున్నంతగా రాణించలేదు. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 190 పరుగలను ఆరెంజ్ ఆర్మీ చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (28 బంతుల్లోనే 47, 5 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లో శార్దూల్ ఠాకూర్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం లక్నో టార్గెట్ 16.1 ఓవర్లలో 5 వికెట్లకు 193 పరుగులు చేసి, పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (26 బంతుల్లో 70, 6 ఫోర్లు, 6 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టించాడు. 18 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. తర్వాతి మ్యాచ్ ను ఈనెల 30న విశాఖపట్నంలో ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆరెంజ్ ఆర్మీ ఆడనుంది.

# టీ20 ప్రపంచకప్‌కు శ్రేయస్‌ను ఎంపిక చేయండి

ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



ఈ ఏడాది నుంచి శ్రేయస్ ఎంత ఫామ్ లో ఉన్నడానేది అందరికీ తెలిసిందే. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్ లో అనుకోకుండా తుదిజట్టులో దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న శ్రేయస్ ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఆ సిరీస్ తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని భారత్ నెగ్గడంలో తను కీలకపాత్ర పోషించాడు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచాడు. అయితే అలాంటి ఆటగాడిని భారత టీ20 జట్టులో ఎందుకు ఆడించడం లేదని ఇంగ్లాండ్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ప్రశ్నించాడు. తను సూపర్ ఫామ్ లో ఉన్నాడని, తన ఆటతీరు టీ20లకు అతికినట్లుగా సరిపోతుందని తాజా ఐపీఎల్ ఇన్నింగ్స్ చూస్తే తెలుస్తోందని వ్యాఖ్యానించాడు. అయితే ఇండియా సెలెక్టర్లు తనని ఎందుకని పొట్టి ఫార్మాట్లో ఆడించడం లేదో తెలియడం లేదని వ్యాఖ్యానించాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో 97 పరుగుల అజేయ ఇన్నింగ్స్ తో శ్రేయస్ దుమ్ము రేపాడు. తన సెంచరీ కోసం చూసుకోకుండా, చివర్లో బ్యాటింగ్ శశాంక్ సింగ్ కు ఇవ్వడం అందరి మనసులను దోచింది. ఈ ఇన్నింగ్స్ గురించి వాన్ మాట్లాడాడు. మెగాటోర్నీలోని ఫామ్ నే ఐపీఎల్లోనూ కొనసాగించాడని కితాబిచ్చాడు. ముఖ్యంగా స్పిన్నర్లను అలవోకగా ఎదుర్కొంటూ భారీ సిక్సర్లను బాదాడని, మైదానం నలువైపులా తను షాట్లు ఆడాడని పేర్కొన్నాడు. ఇక 2023లో జరిగిన వన్డే ప్రపంచప్ లో సత్తా చాటిన శ్రేయస్.. ఒక్క ఫైనల్లో మాత్రమే విఫలమయ్యాడని గుర్తు చేశాడు. మరోవైపు 2023లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టును కోల్పోయాక దేశవాళీల్లో తన సత్తా చాటాడు. పరుగుల వరద పారించడంతో తిరిగి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. నిజానికి గత నెలలో ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో అతనికి తుది జట్టులో చోటు లేదు. అయితే గాయం కారణంగా చివరి నిమిషంలో మ్యాచ్ నుంచి కోహ్లీ తప్పుకోవడంతో శ్రేయస్ ను జట్టులోకి ఎంపిక చేశారు. అప్పటి నుంచి తను జట్టులో రెగ్యులర్ సభ్యునిగా మారిపోయాడు. వచ్చే టీ20 ప్రపంచకప్ భారత్, శ్రీలంకలో జరుగుతుందని, అలాగే వన్డే ప్రపంచకప్ కూడా సౌతాఫ్రికాలో నిర్వహిస్తారని వాన్ తెలిపాడు. అక్కడ పిచ్ లు ఇప్పుడు నెమ్మదిగా మారాయని, ఈ పిచ్ లలో శ్రేయస్ అద్భుతంగా ఆడగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇప్పటికైన టీ20 ప్రపంచకప్ ప్రణాళికల్లో శ్రేయస్ లాంటి అనుభవం గల ప్లేయర్ ని చేరిస్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. మూడు ఫార్మాట్లలో కేవలం వన్డేల్లో మాత్రమే శ్రేయస్ రెగ్యులర్ గా ఆడుతున్నాడు.

# స్పిన్‌ను అవలీలగా ఎదుర్కొంటున్న కోహ్లీ

ప్రత్యర్థులు ఎవరైనా వారి ఆలోచన విరాట్ కోహ్లీ గురించే!. అతడిని ఎలా కట్టిడి చేయాలి? ఎలా ఒత్తిడికి గురిచేయాలనే చూస్తారు ప్రత్యర్థి బౌలర్లు. కొన్నేళ్లుగా స్పిన్ బౌలింగ్?తో కోహ్లీని కట్టిడి చేయడంలో విజయం సాధించారు. పేస్? బౌలింగ్?లో కోహ్లీ గ్యాప్? చూసుకుని పరుగులు రాబట్టగలడు. కానీ స్పిన్? ఎదుర్కోవడంలో కొంత ఇబ్బందికి గురవుతాడు. ఇదే ప్రత్యర్థి జట్లకు ఇన్నాళ్లు అవకాశంగా మారింది. అయితే గతేడాది నుంచి ఆ పరిస్థితి మారింది. కింగ్ కోహ్లీ స్లో బౌలర్లను ఎదుర్కునేందుకు గేమ్? ప్లాన్ మార్చాడు. స్పిన్?ను ఎదుర్కొని నిలబడేందుకు ప్రణాళికలు రచించాడు. శుక్రవారం చెపాక్ వేదిగా చెన్నైతో మ్యాచ్ జరుగుతోంది. అయితే ఇక్కడ స్పిన్? బౌలర్లదే ఆదిపత్యం. అశ్విన్, జడేజా, నూర్ అహ్మద్ వంటి ప్రమాదకర స్పిన్నర్లను కోహ్లీ ఎదుర్కొనున్నాడు. దీంతో గేమ్? ప్లాన్? మార్చిన విరాట్- వీరిని ఎలా తట్టుకోగలడు అనేది ఆసక్తిగా మారింది. ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌లోనే కోహ్లీ ఉద్దేశం స్పష్టంగా కనిపించింది. అతడు కేవలం 36 బంతుల్లో 59 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇది స్పిన్‌కు వ్యతిరేకంగా అతని విధానంలో స్పష్టమైన మార్పును ప్రతిబింబిస్తుంది. విరాట్ ఎప్పటిలాగే ఫ్లూయెంట్?గా బ్యాటింగ్ చేస్తున్నాడని- స్పిన్?పై కోహ్లీ అప్రోచ్?ను చూసిన ఆర్?సీబీ మెంటర్, బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్ అన్నాడు."అతడు(కోహ్లీ) ఇటీవల స్పిన్? బౌలింగ్?లో? అద్భుత ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా వైట్? బాల్ క్రికెట్?లో. అయితే నేను గణాంకాల గురించి లోతుగా వెళ్లదలచుకోలేదు. కానీ టీ20 వరల్డ్? కప్? ఫైనల్ వంటి పెద్ద మ్యాచ్?లను చూస్తే- అలాంటి సమయాల్లో కోహ్లీ జట్టులో కీలకంగా నిలిచాడు. ఛాంపియన్స్? ట్రోఫీ చూసుకున్నా- ఆ మెగా టోర్నీలో భారత్? తరఫున అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ కోహ్లీనే. అయితే అది స్పిన్ బౌలింగ్ ఎదుర్కొకుండా సాధ్యం కాదు." అని దినేశ్ అన్నాడు. గణాంకాలకు అతీతంగా కోహ్లీలో ఉన్న ఇంకా మెరుగుపడాలనే తపన ప్రత్యేకంగా నిలుస్తుందని చెప్పాడు దినేశ్? కార్తీక్. ఇటీవల జరిగిన ఆర్?సీబీ ట్రైనింగ్? సెషన్- కోహ్లీలో మేటిగా ఆడాలనే తపనను మరింత బలపరిచిందని అన్నాడు."ఈరోజు మీరు అతడితో మాట్లాడినా- అతడు మరో షాట్?పై పనిచేయాలని అనుకుంటాడు. కోహ్లీ కెరీర్? ఈ స్టేజ్?లో ఉన్నా, అతడు తన గేమ్?కు ఎంతో కొంత ఇంకా యాడ్? చేయాలని అనుకుంటాడు. దాన్ని బట్టి అర్థమవుతుంది అతడిలో ఎంత ఆకలి ఉందో. అతడు కేవలం మరింత మెరుగుపడాలని, స్థాయిని పెంచాలని కోరుకుంటున్నాడు. అదే అతడిని ప్రత్యేక ఆటగాడిగా నిలిచేలా చేస్తోంది" అని దినేశ్ కార్తీక్ వెల్లడించాడు.



# అందరి దృష్టిని ఆకర్షిస్తున్న అనికేత్



క్రికెట్‌లో ఏ బ్యాటరైనా పరుగుల వరద పారించాలనే క్రీజులోకి దిగుతాడు. ఒక్కో బౌలర్?ను లక్ష్యంగా చేసుకొని ఎడాపెడా బాదేయాలని చూస్తాడు. ఈ క్రమంలో ఫలానా బంతిని బౌండరీనే బాదాలి లేదా స్టాండ్స్?లోకి పంపాలి అని ఏ ప్లేయర్ కూడా ఆలోచించడు. అతడి దృష్టంతా కేవలం బంతిని కచ్చితంగా, బలంగా బాదడంపైనే ఉంటుంది. అయితే ఐపీఎల్?లో మాత్రం సన్‌రైజర్స్ బ్యాటర్ ఇప్పటివరకు ఓన్లీ సిక్స్‌లే బాదాడు. 23ఏళ్ల అనికేత్ వర్మ ఈ సీజన్?లోనే రాజస్థాన్‌తో మ్యాచ్?లో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్?లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఒక సిక్స్?తో 7 పరుగులు చేశాడు. ఇక తాజాగా శుక్రవారం లఖ్‌నవూతో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ యంగ్ బ్యాటర్ అనికేత్ అందరి దృష్టి ఆకర్షించాడు. హెన్రిచ్ క్లాసెన్ తర్వాత బ్యాటింగ్?కు దిగిన అనికేత్, వచ్చి రాగానే సిక్స్?లతో విరుచుకుపడ్డాడు. 276.92 స్ట్రైక్?రేట్?తో 13 బంతుల్లోనే 36 పరుగులతో చిన్నపాటి విధ్వంసం సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్?లో 5 సిక్స్?లు ఉన్నాయి. అలా ఇప్పటివరకు ఐపీఎల్?లో ఆడిన రెండు మ్యాచ్?ల్లో 6 సిక్స్?లు బాదాడు. ఇందులో ఒక్క ఫోర్ కూడా లేకపోవడం విశేషం. ఉత్తర్?ప్రదేశ్? ఝాన్సీకి చెందిన అనికేత్(22) మధ్యప్రదేశ్? తరఫున దేశవాళీ క్రికెట్ ఆడాడు. గురువారం విధ్వంసం సృష్టించిన ఈ క్రికెటర్ ఐపీఎల్?లోకి రాకముందు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడాడు. అండర్? 23ల్లో కర్ణాటకతో జరిగిన మ్యాచ్?లో అనికేత్? ప్రతిభ బయటపడింది. చెన్నైలో జరిగిన బుచ్చిబాబు టోర్నమెంట్ సహా ఇతర ఫార్మట్లలోనూ అనికేత్ సెంచరీలు బాదాడు. మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్-200పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి అనికేత్ ఔరా అనిపించాడు.

శనివారం, 29 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

## ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫఈస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టామ్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్



నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.

# రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్





## అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

# వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి.ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది.




సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

# రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.




# కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

# ఇప్పట్లో ప్రభాస్ పెళ్లి లేనట్టే...

సోషల్ మీడియాలోనూ ప్రభాస్ పెళ్లి గురించి రకరకాల పోస్టులు దర్శనమిచ్చాయి. వీటిని చూసిన చాలామంది ప్రభాస్ పెళ్లి వార్తలు నిజమేననుకున్నారు. అయితే వాటిలో ఎలాంటి నిజం లేదని తేలిపోయింది. ప్రభాస్ పెళ్లి వార్తలపై ఆయన టీమ్ స్వయంగా స్పందించింది. ఇలాంటి అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. దీంతో ప్రభాస్ పెళ్లి వదంతులకు చెక్ పడినట్టైంది.



# క్రేజీ కాంబో... విజయదేరవకొండతో కీర్తిసురేష్ సినిమా

'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హెూమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జస్ట్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక సుహాస్ పక్కన 'ఉప్పు కప్పురంబు' మూవీ ఇప్పటికే కన్ఫామ్ అయిన సంగతి తెలిసిందే. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుని 'మహానటి'గా కీర్తించబడుతోన్న కీర్తి సురేష్ ఇకపై కమర్షియల్ బాటలో నడుస్తూ గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతోందట. చాలామంది హీరోయిన్లు కెరీర్ తొలినాళ్లలో గ్లామర్ పాత్రలు చేసి పెళ్లి తర్వాత హెూమ్లీగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. కీర్తి మాత్రం ఇన్నాళ్లూ కాస్త పద్ధతిగా కనిపించి పెళ్లి తర్వాత గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి తెగ కష్టపడుతోంది. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.



